# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్: మహేష్ యాదవ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 12 సంచిక : 202 శుక్రవారం 13-12-2024 పేజీలు : 8 వెల-6




## పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధిపై

# రెండవ రోజు కలెక్టర్ల సమావేశం




- రాష్ట్రంలో వివిధ సామాజిక పించన్లు అర్హులకు అందేలా, అనర్హులను తొలగించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.
- ఇందుకు సాంకేతిక, హైబ్రిడ్ విధానాలను వినియోగించి ఫిజికల్ వెరిఫికేషన్‌తో అనర్హులను తొలగించాలి.
- ముఖ్యంగా వికలాంగులకు జారీ చేసే సదరం సర్టిఫికెట్ల జారీలో అక్రమాలను పూర్తిగా నివారించాలి.
- సర్టిఫికెట్లు జారీ చేసే డాక్టర్లు మెడికల్ బోర్డు మార్గదర్శకాలు సక్రమంగా పాటిస్తున్నారా లేదా పరిశీలించాలి.

-మిగతా 2లో



# బియ్యం మాఫియాకు జగన్ సపోర్ట్ చట్టవిరుద్ధం

**వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన మాఫియాపై తెలుగుదేశం సీనియర్ నేత విమర్శలు గుప్పించారు. జగన్ కు ఈ అక్రమాల్లో వాటా ఉంది కాబట్టే ఆయన ఈ మాఫియాకు సపోర్ట్ గా తన గళం విప్పుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్కో హామీని నెరవేర్చడంపై దృష్టిపెట్టిందన్నారు.**

అమరావతి పల్లె వెలుగు

బియ్యం మాఫియాపై ఏపీ ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రకటన చట్టవిరుద్ధమంటూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యనమల రామక ృష్ణ?డు మండిపడ్డారు. బియ్యం మాఫియా వెనుక జగన్ హస్తం ఉన్నందువల్లే ఈ అక్రమాలను ఆయన సమర్థిస్తున్నారన్నారు.

# అంతా మా ఇష్టం

## యదేచ్ఛగా తెలుగు గంగా బిలుకు తరలింపు


కొరవడిన అధికారుల పర్యవేక్షణ..!
ప్రభుత్వ ఆదాయానికి గండి.
జెసిపి సహాయంతో తెలుగు గంగ బిల్లు తరలింపు.
అనుమతులు మాకు అక్కర్లేదు

2లో



పాములపాడు డిసెంబర్ 12 పల్లె వెలుగు

పాములపాడు మండలంలో తెలుగు గంగా బిల్లుకు అనుమతులు లేకుండా తరలిస్తున్నారు. నేషనల్ హైవే రహదారికి అనుమతుల ద్వారా తెలుగు గంగా బిల్లుకు మిషన్ ద్వారా వాటిని పొగలగొట్టి టిప్పర్ల సహాయంతో నేషనల్ హైవే రహదారికి ఉపయోగిస్తున్నారు. అనుమతులు తీసుకొని ప్రభుత్వానికి కొంత రుసుము చెల్లించి తెలుగు గంగా బిల్లుకును తరలిస్తున్నారు. వీటి ద్వారా ప్రభుత్వ ఆదాయానికి మేరకు లబ్ది లభిస్తుంది. ఇలా అనుమతులు లేకుండా తరలించడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



## ఢిల్లీ పర్యటనలో ఉన్న

# సీఎం రేవంత్ రెడ్డి



**కిషన్ రెడ్డిని కలిసినప్పుడు సీఎం వెంట కాంగ్రెస్ ఎంపీలు వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్న ముఖ్యమంత్రి**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అభివ ృద్ధి పనుల నిమిత్తం వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం కిషన్ రెడ్డిని కలిశారు. కిషన్ రెడ్డికి పుష్పగుఛరే ఇచ్చి, శాలువా కప్పారు. రేవంత్ రెడ్డికి కూడా కిషన్ రెడ్డి శాలువా కప్పారు. అనంతరం ఇరువురు కాసేపు వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ భేటీలో కాంగ్రెస్ ఎంపీలు కూడా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆ తర్వాత కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ కానున్నారు.

## చంద్రబాబు గారి అర్ధ సంవత్సర పాలన పూర్తిగా అర్థరహితం: షర్మిల

ఏపీలో కూటమి పాలనకు ఆర్నెల్లు పూర్తి
ఇచ్చిన హామీలు అమలు
చేయలేదంటూ షర్మిల విమర్శలు
ప్రజలు సంతృప్తిగా ఉన్నారని
చెప్పుకోవడం సిగ్గుచేటు అంటూ ఫైర్

2లో




'వన్ నేషన్ - వన్ ఎలెక్షన్'కు

## కేంద్ర కేబినెట్ ఆమోదం

మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం
జమిలికి ఆమోదముద్ర వేసిన కేబినెట్
ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

2లో




## ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు: నారా లోకేశ్

అమరావతిలో జిల్లా కలెక్టర్లతో సమావేశం
హాజరైన మంత్రి నారా లోకేశ్
జీరో డ్రాపవుట్స్, ఎన్ రోల్ మెంట్ పై దృష్టి సారించాలని వెల్లడి
మధ్యాహ్న భోజనం, హాస్టల్ మెస్ నాణ్యతకు చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ

2లో




గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్ల లో మౌలిక సదుపాయాలు, ఫలితా లపై ద ృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారు లంతా నడుంబిగించా లనిరాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు

# చంద్రబాబు గారి అర్ధ సంవత్సర పాలన పూర్తిగా అర్ధరహితం: షర్మిల

ఏపీలో కూటమి పాలనకు ఆర్నెల్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నేత ృత్వంలోని చంద్రబాబు గారి అర్ధ సంవత్సర పాలన పూర్తిగా అర్ధ రహితమని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలకు ఈ ఆరు నెలల్లో దిక్కులేదు... మేనిఫెస్టోలో పేర్కొన్న 60 హామీలు పత్తా లేవని విమర్శించారు.

“సింగిల్ సిలిండర్ తో మమ అనిపించారు. 3 వేల నిరుద్యోగ భ ృతి ఎక్కడ? 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు... ఇచ్చారా? అని అడుగుతున్నా. చదువుకునే ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇస్తామని పంగనామాలు పెట్టారు. రైతుకు రూ.20 వేలు ఇస్తామంటూ ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకాన్ని దుఃఖీభవ పథకంలా మార్చేశారు.

ప్రతి మహిళకు రూ.1500 అన్నారు... ఈ ఆడబిడ్డ నిధి అడ్రస్ లేదు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం అన్నారు... ఎప్పట్నించో చెప్పమంటే పండుగలు, పబ్బాలు పేర్లు చెబుతున్నారు. జూన్ 12న తొలి సంతకం డీఎస్సీ ఫైల్ పై పెట్టారు... ఇప్పటికీ నోటిఫికేషన్ కు దిక్కులేదు. ఉచిత ఇసుక పథకంలో ఉచితం కనిపించడంలేదు.

చంద్రబాబు 2014 నుంచి 2019 వరకు మొదటి ఐదేళ్లు అరచేతిలో వైకుంఠం చూపించారు. ఇప్పుడు మళ్లీ అదే చేతిలో కైలాసం చూపిస్తున్నారు. ఈ ఆరు నెలల్లో రూ.17,500 కోట్ల భారాన్ని జనం నెత్తిన వేశారు. నాణ్యమైన మద్యం అంటూ ధరలు పెంచారు.

ఎన్నికల హామీలపై ప్రశ్నిస్తే... రాష్ట్రం వెంటిలేటర్ పై ఉందని చంద్రబాబు ఇప్పటికీ అదే చెబుతున్నారు. వైసీపీ వాళ్లు ఐదేళ్లు అడవి పందుల్లా మేశారని, అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టాలని అంటున్నారు. నిజమే... వైసీపీ వాళ్లది దోపిడీ పాలన, దొంగల పాలన... అందుకే జనాలు బుద్ధి చెప్పారు. మీరేదో ఉద్ధరిస్తారని కదా ప్రజలు మీకు పట్టం కట్టింది... మరి మీరు చేస్తున్నదేమిటి? ఈ ఐదేళ్లూ రాష్ట్రాన్ని గాడిలో పెడుతూనే ఉంటారా? ఇచ్చిన హామీల గురించి ఆలోచించరా?

గత సర్కారు తప్పులను ఎత్తిచూపుతూ ఈ ఆర్నెల్లు కాలయాపన చేశారు. మీ 4.0 ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ ముగిసింది బాబు గారూ! హామీలను అమలు చేయకుండానే, ప్రజలు సంత ృప్తిగా ఉన్నారని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేసేలా చూడండి” అంటూ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ‘వన్ నేషన్ - వన్ ఎలెక్షన్’కు కేంద్ర కేబినెట్ ఆమోదం

జమిలి ఎన్నికల(వన్ నేషన్ - వన్ ఎలెక్షన్)కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జమిలికి ఆమోదముద్ర వేసింది. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. దేశంలో వేర్వేరుగా ఎన్నికలు జరుగుతుండటం... దేశ ప్రగతికి ఆటంకంగా పరిణమిస్తోందని ఎన్డీయే ప్రభుత్వం తొలి నుంచి వాదిస్తున్న సంగతి తెలిసిందే.

జమిలి ఎన్నికలకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేత ృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 18,626 పేజీల నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసింది.

తొలి దశలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని...

ఆ తరువాత 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది.

# ఆరు నెలల పాలనలో అనేక అడుగులు వేశాం

రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో ఆరు నెలలు గడిచింది. నిర్బంధంలో, సంక్షోభంలో, అభద్రతలో గడిపిన ఐదేళ్ల కాలాన్ని ఒక పీడకలగా భావించి తమ అభివ ృద్ధి కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు. బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజల ఆశలను, ఆకాంక్షలను తీర్చేందుకు నేను, నా మంత్రివర్గ సహచరులు క ృషి చేస్తున్నాం. ఈ ఆరు నెలల్లో గాడి తప్పిన వ్యవస్థల్ని సరిదిద్దాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం. సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర?యాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం. ‘రాష్ట్రమే ఫస్ట్...ప్రజలే ఫైనల్’ అనే నినాదంతో ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నాం. చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి...ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. మీ ఆశీస్సులు, భాగస్వామ్యంతో...స్వరా?ంధ్ర - 2047 విజన్ తో ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ 1 గా నిలబెడతాం.



# అడ్వకేట్ల గౌరవం కాపాడాలి!

2019--%20లలో సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ సర్టిఫికెట్లు ఐదు సంవత్సరాల కాలపరిమితికి జారీ చేశారు. అవి తయారు చేసి ఇచ్చేసరికి 2022 వచ్చేసింది. 2020, 2021లలో కరోనా వల్ల కోర్టులు జరగలేదు. అయినా 2025 జనవరి 1కి సర్టిఫికెట్ల కాల వ్యవధి ముగిసినందున

అడ్వకేట్ల గౌరవం కాపాడాలి!


2019%--%20లలో సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ సర్టిఫికెట్లు ఐదు సంవత్సరాల కాలపరిమితికి జారీ చేశారు. అవి తయారు చేసి ఇచ్చేసరికి 2022 వచ్చేసింది. 2020, 2021లలో కరోనా వల్ల కోర్టులు జరగలేదు. అయినా 2025 జనవరి 1కి సర్టిఫికెట్ల కాల వ్యవధి ముగిసినందున మరల ఐదేళ్లకి రెన్యువల్, కొత్తగా ఐదు సంవత్సరాల ప్రాక్టీస్ ముగిసినవారు వెరిఫికేషన్ చేయించుకోవాలని బార్ కౌన్సిల్ సర్క్యులర్ ఇచ్చింది. దాని ప్రకారం డిసెంబర్ 21లోగా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ అప్లికేషన్లు పంపించుకోవాలి.

2019%--%2020లలో సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ అప్లికేషన్లు పెట్టమని అన్నప్పుడు, డిగ్రీ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయాలని, ఫేక్ సర్టిఫికెట్లు ఉన్నవారిని తొలగించాలన్నది ఉద్దేశ్యమని చెప్పారు. కొన్ని ఫేక్ సర్టిఫికెట్లు కనుగొన్నట్లు ప్రకటించారు. అయితే సకాలంలో అప్లికేషను పెట్టుకోలేని వారు, కొన్ని కారణాల వల్ల డిగ్రీ సర్టిఫికెట్లు దగ్గర లేని వారు సర్టిఫికెట్లు పొందలేకపోయారు. వారిలో చాలా మంది సక్రమంగా బిఎల్/ఎల్ఎల్బి చదివి డిగ్రీ పొంది, బార్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారున్నారు. వీరంతా గౌరవప్రదంగా అడ్వకేట్ అనే స్టేటస్ ఉంచుకోవాలి అనుకున్నవారే. అలాగే కొంతమంది ఆడవాళ్ళు కుటుంబ బాధ్యతల వలన ఏక్టివ్ ప్రాక్టీస్ చేయలేకపోయినా, తమ అడ్వకేట్ హోదా ఉంచుకుని, తెలిసిన వారికి సలహాలు ఇస్తూ గౌరవం పొందుతున్నారు... ఇలాంటి వారు సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ పొందలేకపోయారు.

ఇప్పుడు మళ్లీ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ రెన్యువల్ అప్లికేషన్లు పెట్టమని ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం అడ్వకేట్ ప్రాక్టీస్ చేస్తున్నట్లుగా చూపించడానికి 5 వకాల్తాలు, 5 మెమో ఆఫ్ అప్పియరెన్స్‌లు, డ్రాఫ్టింగ్ డీడ్స్‌కు సంబంధించిన ఆధారాలు పెట్టాలి. లేదా కోర్టు వెబ్‌సైట్ లేదా కాజు లిస్టులో న్యాయవాది పేరు ఉంటే వాటిని, లేదా తీర్పు/ఆర్డరు కాపీలలో న్యాయవాది పేరు ఉంటే వాటిని జతపరచాలి. ఈ ఆధారాలు జత చేయకపోతే బార్ కౌన్సిల్ లిస్టు నుంచి సదరు అడ్వకేట్ పేరును తొలగిస్తారు. వారు ప్రాక్టీస్ చేయడానికి, ఓటింగులో పాల్గొనడానికి అర్హత కోల్పోతారు. ఈ నిబంధనలు అడ్వకేట్లకు సమస్యగా మారుతున్నాయి. బార్ కౌన్సిల్ ఎన్నికలలో ప్రాక్టీస్ చేస్తున్న వారినే ఓటర్లుగా నమోదు చెయ్యాలని, బార్ కౌన్సిల్ సభ్యులుగా ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్లకే అవకాశం కల్పించాలి అనుకోవడం కొంత సబబే. కానీ ఎన్నికలకు, బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్ ఎన్‌రోల్‌మెంట్‌కు ముడిపెట్టడం సరైనది కాదు.

అడ్వకేట్ చట్టం, బార్ కౌన్సిల్ రూల్స్ ప్రకారం న్యాయ డిగ్రీ పొంది, బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారందరూ అడ్వకేట్లుగా ప్రాక్టీస్ చేయడానికి అర్హులు. కానీ ఈ నిబంధనల వల్ల కొందరు అడ్వకేట్లకు సమస్య వస్తోంది. కొంతమంది అడ్వకేట్లు ఛాంబర్ ప్రాక్టీస్ చేస్తూ ఉంటారు. వారి సలహాలు, డ్రాఫ్టింగ్ కక్షిదారులకు, సహ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరం. వారు రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేయకపోయినా అడ్వకేటుగా గౌరవం పొందుతుంటారు. మరికొంత మంది అడ్వకేట్లు తమ సీనియర్ల దగ్గర పనిచేస్తూ ఉంటారు. సాధారణంగా సీనియరు మాత్రమే కోర్టులో వకాల్తా వేస్తారు. జూనియర్ అడ్వకేట్ వకాల్తానామాపై సీనియర్‌తో పాటు సంతకం చెయ్యకపోయినా, సీనియర్ తరపున కేసు విచారణ చేసే విధానం అమలులో ఉంది. కొన్ని కారణాల వల్ల జూనియర్ అడ్వకేట్లతో వకాల్తా సంతకం చేయించరు.

కోర్టుల్లో వకాల్తా వేసి కేసులు వాదించడమే కాదు,




తాము న్యాయ డిగ్రీ పొందిన జ్ఞానంతో నలుగురికి అవసరమైన న్యాయ సలహాలు ఇవ్వడం కూడా అడ్వకేట్లకు గౌరవం. అందుకు అడ్వకేట్‌గా రిజిస్ట్రేషన్, గుర్తింపు ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పుడు ఈ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ నిబంధనల వల్ల వారందరూ అడ్వకేట్ గుర్తింపునకు దూరమవుతున్నారు.

డాక్టర్లు, ఇంజనీర్లు, ఆడిటర్లు... తమ అసోసియేషన్లలో సభ్యులకు ఇటువంటి నిబంధనలు పెట్టలేదు. డాక్టర్లు వైద్యం చేయకపోయినా, ఇంజనీర్లు ఏ ప్రాజెక్టులలో పనిచేయక పోయినా, ఆడిటర్లు ఆడిట్లు చేయకపోయినా, వారందరినీ అసోసియేషన్లలో సభ్యులుగా ఉండనిస్తున్నారు. అటువంటప్పుడు అడ్వకేట్లకే ఈ ప్రాక్టీస్ నిబంధనలు ఎందుకు రూపొందించారో తెలియదు. ఇది ఎవరి ఆలోచన అయినా ఆమోదయోగ్యంగా లేదు.

అడ్వకేట్లు, వారి సంఘాలు, బార్ అసోసియేషన్లు దీని గురించి సరైన ఆలోచన చేయాలి. బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఓటర్లుగా పాల్గొనడానికి వేరే పద్ధతులలో ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టవచ్చు. అంతేకానీ బార్ కౌన్సిల్ ఎన్నికల ఓటర్ల జాబితాకు, బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్‌గా రిజిస్ట్రేషన్‌కు ముడి పెట్టడం సరికాదు. అడ్వకేట్ అనేది ఒక గౌరవం. ప్రాక్టీస్ చేసినా, చేయకపోయినా, అడ్వకేట్‌గా ఎన్‌రోల్‌మెంట్ కావడం న్యాయ డిగ్రీ పొందిన వారి హక్కు, గౌరవం. ఆ గౌరవాన్ని కాపాడండి.

## పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధిపై రెండవ రోజు కలెక్టర్ల సమావేశం

- ఎక్కడైనా సదరం సర్టిఫికెట్ల జారీలో మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి.
- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివ ృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఓ వరం.
- ఉపాధి నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించాలి.
- 100 రోజుల పనులు పూర్తి చేస్తే మెటీరియల్ కాంపోనెంట్ కింద నిధులు వస్తాయి. వాటితో వేగవంతంగా పనులు పూర్తి చేయొచ్చు.
- 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదల చేశాం. మరో రూ.1100 కోట్లు త్వరలో విడుదల కానున్నాయి.
- రాష్ట్రంలో సుమారు 80వేల కి.మీ లు గ్రామీణ రహదార్లు ఉన్నాయి. మేజర్ పంచాయితీ రోడ్లు అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకోవాలి.
- గ్రామాల్లో అంతర్గత రహదారులు అభివ ృద్ధి సంత ృప్తికరంగా ఉందని సియం సంతోషం వ్యక్తం చేశారు.
- గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, తాగునీరు, మరుగుదొడ్లు, ఇంటింటా చెత్త సేకరణ వంటి కనీస సౌకర్యాలు కల్పించడం పంచాయితీల బాధ్యత.
- 15వ ఆర్థిక సంఘం, సీనరేజీ తదితర నిధులు సమీకరించి పనులు చేపట్టాలని సియం చంద్రబాబు కలెక్టర్లుకు స్పష్టం చేశారు.
- గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఈ ప్రభుత్వంలో ఆ పనులన్నీ పూర్తిగా మొదలు పెట్టాం.
- డ్వాక్వా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి.
- సుమారు 30 ఏళ్ళుగా స్వయం సహాయక సంఘాల మహిళలు కేవలం పొదుపు చేయడం, బ్యాంకు రుణాలు తీసుకోవడం, చిన్న చిన్న వ్యాపారాలు చేయడానికే పరిమితం అయ్యారు.
- ఇకపై ప్రతీ డ్వాక్వా మహిళను ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని సియం స్పష్టం చేశారు.

## అంతా మా ఇష్టం

మండలంలో అధికారుల అనుమతులు లేకుండా పట్టపగలు యదేఛగా తరలిస్తున్నారు.

మండలంలోని తెలుగు గంగా నుంచి బిలుకు రవాణా జోరుగా సాగుతోంది. గతంలో రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా తరలించిన బిలుకు ప్రస్తుతం పట్టపగలు కూడా నిరరయంగా రవాణా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. 6 ట్రాక్టర్ల మేర తెలుగు గంగా నుంచి సమీప ప్రాంతాలకు బిల్లుకు తరలిస్తున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినపడుతున్నాయి. ట్రాక్టర్ల ద్వారా బిలుకు అక్రమంగా తరలిస్తున్న వాటిని పట్టించుకోవడంలో అధికారులు శూన్యం. కావున అధికారులు అక్రమంగా తరలిస్తున్న తెలుగుంగా బిలుకు వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్టర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు: నారా లోకేశ్

. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

“ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు. పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెరార్మేన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వంద రోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు ద ృష్టి సారించాలి.

ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై ద ృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెసులుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై ద ృష్టిపెట్టాలి.

ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివ ృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రతివారం విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి.

పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం. అన్ని స్కూళ్లు, కాలేజీల్లో ఈగల్ టీమ్స్, క్లబ్స్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. కేజీ టు పీజీ కరిక్యులమ్ ప్రక్షాళనను చర్యలు చేపడుతున్నాం.

అపార్ ఐడీ విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. దీనివల్ల తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు. సాంకేతిక సమస్యలు అధిగమించి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులంతా క ృషిచేయాలి” అని మంత్రి లోకేశ్ కోరారు.



# ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీలు





**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 12. పల్లె వెలుగు**):ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో,నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో గురువారం నంద్యాలలో రామక ృష? డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామక ృష? విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామక ృష?రెడ్డి ముఖ్యఅతిథిగా, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్ గౌరవ అతిథులుగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామక ృష?రెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని,ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని అన్నారు.

డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ చదరంగం క్రీడ బాలలలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని, నిరంతర సాధన విజయాలకు కీలకమని అన్నారు.డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ ఈ పోటీలలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 170 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఇందులో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సంఘం తరపున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. భవిష్యత్తులో జాతీయస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్ నంద్యాలలో నిర్వహిస్తామని ప్రకటించారు.

నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి, టోర్నమెంట్ నిర్వాహకులు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో వివిధ వయసు కేటగిరీలలో మొదటి పది స్థానాలలో నిలిచిన క్రీడాకారులకు నంద్యాల లయన్స్ క్లబ్ యువజన విభాగం సౌజన్యంతో బహుమతులు అందజేస్తున్నామన్నారు.క్రీడాకారులకు భోజన వసతి బేతంచెర్ల పాలిటెక్నిక్ కళాశాల ఓ ఎస్ డి రాజేష్ సౌజన్యంతో ఏర్పాటు చేశారని తెలిపారు.

సభానంతరం డాక్టర్ జి. రామక ృష?రెడ్డి, డాక్టర్ మధుసూదనరావు చెస్ బోర్డు పై పావులు కలిపి చదరంగం పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ గోవింద జీయర్, జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి,టోర్నమెంట్ పర్యవేక్షురాలు సుజాత, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శులు రాజా చక్రవర్తి,ఇమామ్, కోశాధికారి నాగశ్రీనిష్,లయన్స్ క్లబ్ సభ్యులు రత్నకుమార్ ,సుజిత్ రాఘవ,రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన చదరంగం క్రీడాకారులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పార్కును సందర్శించిన మాజీమంత్రి బుగ్గన



**డోన్, పల్లె వెలుగు డిసెంబర్ :12** పట్టణంలోని కే వి ఎస్ యోగ పార్క్ నందు ఉదయం మార్నింగ్ వాక్ చేసిన గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ అక్కడికి వచ్చినటువంటి యోగ చేసుకునేవారితో మాట్లాడడం జరిగింది. అక్కడికి వచ్చినటువంటి వాకర్స్ పార్కులను క్లీన్ చేయక పోవడం వలన పార్కులలో సాయంకాలం పూట ఈగలు దోమలతో వాకర్స్ అనారోగ్యానికి గురి అవుతున్నారని మున్సిపల్ కమిషనర్ కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవట్లేదని గత ప్రభుత్వంలో పార్కులన్నీ నీటిగా ఉన్నాయని బుగ్గన కు

ఫిర్యాదు చేయడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ కి తక్షణం స్ప్రే చేయించాలని బుగ్గన రాజేంద్రనాథ్ తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ,వైస్ చైర్మన్ జాకీర్, నంద్యాల జిల్లా బీసీ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు కురుకుందు హరి , కుమ్మరి రాజు,పాలుట్ల రఘురామయ్య, వంశి, మలయాళ శీను, సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

# పజలు సంతృప్తి చెందేలా పనిచేయండి

**సచివాలయ సిబ్బందికి నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**

**125, 126వ సచివాలయాల ఆకస్మిక తనిఖీ**



**కర్నూలు పల్లె వెలుగు**...ప్రభుత్వ సేవల కోసం సచివాలయాలకు వచ్చే ప్రజలు సంత ృప్తి చెందేలా సిబ్బంది పనిచేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సూచించారు. గురువారం ఎన్.ఆర్. పేటలోని 125, 126వ సచివాలయాలను కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్లను కమిషనర్ పరిశీలించారు. ఎంఎస్ఎంఈ సర్వే, పన్ను వసూళ్ళపై కమిషనర్ ఆరా తీశారు. సచివాలయానికి వచ్చే ప్రతి పౌరుడు సంత ృప్తి చెందేలా సేవలు అందించాలని, కష్టతరమైన పనులు ఉంటే, జాప్యం చేయకుండా వెంటనే సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. సచివాలయం, పరిసర ప్రాంతం తప్పనిసరిగా పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే జిల్లా కోర్టు, మున్సిఫ్ కోర్టుల ప్రాంగణాలను కమిషనర్ పరిశీలించారు. న్యాయవాదుల అభ్యర్థన మేరకు పార్కింగ్,



ఫుట్‌పాత్, పారిశుద్ధ్య పనులకు సంబంధించి పలు ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కొండారెడ్డి బురుజు, పెద్ద మార్కెట్, జమ్మిచెట్టు ప్రాంతాల్లో కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ క్రిష?లత, శానిటేషన్ ఇంస్పెక్టర్ మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సదరంపై ఎవరైనా అవినీతికి పాల్పడినట్లైతే బాధ్యులైన వైద్యులు/ఉద్యోగులపై చర్యలు అపో్ప



## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సదరంపై సమీక్ష సమావేశం

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గురువారం సూపరింటెండెంట్ ఛాంబర్‌లో సదరం కి సంబంధించిన సమావేశానికి పలు విభాగాల హెచ్ ఓ డి లైన న్యూరో సర్జరీ, న్యూరాలజీ, సైకియాట్రి, ఆర్థోపెడిక్స్, ఈఎన్ టి మరియు సదరం సిబ్బంది తో సదరంకి సంబంధించిన పలు అంశాలపై సదరంక్యాంప్, రికార్డులు, రిజిస్ట్రేషన్ సంబంధిత వివరాలు మరియు పెండింగ్‌లో ఉన్న జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

ఆసుపత్రి సదరంపై అప్రూవల్ అయిన కేసులు మరియు పెండింగ్ కేసులు మరియు ఇతర కేసులపై ఆరా తీశారు అనంతరం ఏవైనా పెండింగ్ ఉంటే దాన్ని త్వరగా పూర్తి చేయాలని సదరం సిబ్బందికి ఆదేశించారు.

అంగవైకల్యం లేని దరఖాస్తుదారులకు నకిలీ సదరం సర్టిఫికేట్లు జారీ చేసినందుకు లేదా సదరం సర్టిఫికేట్లలో వైకల్యం శాతాన్ని పెంచినందుకు వైద్యులు మరియు ఇతర ఉద్యోగులపై ఫిర్యాదులు ఎవరైనా చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

సదరంపై ఎవరైనా అవినీతికి పాల్పడినట్లైతే బాధ్యులైన వైద్యులు/ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సదరం సర్టిఫికెట్ల జారీలో పాల్గొన్న వైద్యులతో సహా ఉద్యోగులందరూ



వైకల్య ధ ృవీకరణ పత్రాలను ప్రాసెస్ చేయడంలో మరింత జాగ్రత్తగా మరియు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంలు, డా.శ్రీరాములు, సిఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, ఆర్తో హెచ్వైడి, డా.శ్రీనివాసులు, న్యూరాలజీ హెచ్ ఓ డి, డా.శ్రీనివాసులు, సైకియాట్రి హెచ్ ఓ డి డా.నాగేశ్వరరావు, న్యూరో సర్జరీ ఇన్చార్జ్ హెచ్ ఓ డి, డా.రామ్ బాలాజీ నాయక్, ఈ ఎన్ టి హెచ్ ఓ డి, డా.వీర కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

# వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి.





## అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

## హెల్ప్ లైన్ నెంబర్లు 08772256766, 9000822909

**తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 12పల్లె వెలుగు**

వరదల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయట రావద్దని, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. గురువారం నగరంలోని లోతట్టు ప్రాంతాలైన కొరమేనుగుంట, గొల్లవానిగుంట, ఆటోనగర్, పూలవాణి గుంట, లక్ష్మీపురం కూడలి, బాలాజి కాలని, డి.ఆర్.మహల్ రోడ్డు, అండర్ బ్రిడ్జి, కేశవాయన గుంట, నారాయణ పురం తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యవేక్షించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామన్నారు. నగరంలో ఎక్కడా నీరు నిలవకుండా మురుగు కాలువల్లో జెసిబిల సాయంతో చెత్త తొలగిస్తున్నామని అన్నారు. నగరంలో అండర్ బ్రిడ్జి ల వద్ద నీరు నిలిస్తే తొలగించేందుకు మోటార్లు సిద్ధంగా ఉంచామని, పోలీసులు సహకారంతో బారికేడ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఎక్కడైనా చెట్లు కిందపడినా, కొమ్మలను తొలగించేందుకు సిబ్బందిని సిద్ధంగా ఉంచామని అన్నారు. విద్యుత్ అంతరాయం రాకుండా తగు చర్యలు చేపట్టామని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లోనూ, ఇబ్బందులు పడే ప్రజల కోసం ప్రత్యేకంగా 17 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, అందులో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

వర్షం అధికంగా ఎక్కువగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , అవసరం ఐతే తప్ప బయటకు రావొద్దని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా వెంటనే హెల్ప్ లైన్ నంబర్లను 08772256766, 9000822909 సంప్రదించాలని, తమ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీఎస్పీ రామక ృష? ఆచారి, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, డి.ఈ.లు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, అధికారులు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతీ, సిబ్బంది ఉన్నారు.

# ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?



**కర్నూలు పల్లె వెలుగు**.......నగరపాలక సంస్థకు ఆదాయం పెంపునకు మార్గాలను అన్వేషించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? అధికారులను సూచించారు. గురువారం పాత బస్టాండ్ కేఎంసి పెట్రోల్ పంపు, కింగ్ మార్కెట్ వద్ద మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను రెవెన్యూ విభాగం అధికారులతో కలిసి అదనపు కమిషనర్ పరిశీలించారు. పెట్రోల్ పంపులో పలు రిజిస్టర్‌లను పరిశీలించి, అనంతరం సిబ్బందితో మాట్లాడారు. గత కొంతకాలంగా నెలకొన్న కొన్ని సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే పెట్రోల్ పంపు అభివ ృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అదనపు కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కింగ్ మార్కెట్ వద్ద మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన అదనపు కమిషనర్, మున్సిపల్ వ్యాపార సముదాయాల్లో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్.ఓ. జునైద్, ఆర్.ఐ. శేషాద్రి, ప్రత్యేక అధికారి జి.ఎం. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15 వ తేదీన, కడప లో నిర్వహించబోయే భారీ సభను జయప్రదం చేయండి



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 12 పల్లె వెలుగు** ):నంద్యాల స్థానిక ద(బ్రాయిల్ మజీద్ నందు జరిగిన సమావేశం లో నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న మైనారిటీ లకు వ్యతిరేక విధానాలు, రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నల్ల చట్టాలపై, ముఖ్యంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అమలు చేయాలనుకుంటున్న వక్ఫ్ అమెండ్మెంట్ బిల్ కు వ్యతిరేకంగాను, ఒకవైపు 1991లో పార్లమెంటు ఆమోదించిన ప్రార్థనా స్థలాల చట్టం ప్రస్తుతం ఉన్న మసీదులు, దేవాలయాలు, చర్చిలు యధావిధిగా కొనసాగాలని చెప్తున్నా, కొంతమంది హైకోర్టు న్యాయమూర్తులు ఇటువంటి ప్రార్థన స్థలాలపై వచ్చిన పిటిషన్లను ఆమోదించి సర్వేలకు అనుమతి ఇవ్వడం ద్వారా రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, తద్వారా భారతదేశంలో అలజడులు స ృష్టించడం, మతసామరస్యాన్ని దెబ్బతీయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్న ఈ తరుణంలో, ఈనెల 15న ఆదివారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు కడపలో జమీయతే ఉలమా – ఎ – హింద్ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభ కు నంద్యాల ముస్లిం సోదరులందరూ తప్పక పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ, జాతీయ ఐక్యత, దేశ ప్రజల సమానత్వం, దేశాభివ ృద్ధి కోసం జరిగే ఈ సభను ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు ఒక విధిగా, బాధ్యత భావించి ఇందులో పాల్గొని కేంద్ర ప్రభుత్వం ముస్లింల పట్ల అనుసరిస్తున్న విధానాలకు గళమెత్తి నిరసించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరవ్వడం ద్వారా అల్లా కు చెందిన ప్రార్థన స్థలాలు, పొలాలు, మసీదులు, దర్గాలు, భూములు, మతమౌఢ్యం తో చెలరేగిపోతున్న కేంద్ర ప్రభుత్వం కబ్జా చేయకుండా కాపాడుకోవలసి వుందని, రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది, గౌరవ అధ్యక్షులు మొహమ్మద్ అబులైస్, కో కన్వీనర్లు సద్దాం హుస్సేన్, మస్తాన్, నంద్యాల ముస్లిం జేఏసీ సభ్యులు ఉస్మాన్, అబ్దుల్ మునీర్, ఆడిటర్ బాషా, సర్దార్ పాల్గొన్నారు

# పునరావాస కేంద్ర్రాలను సద్వినియోగం చేసుకోండి.

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 12 పల్లె వెలుగు** తుఫాన్ నేపథ్యంలో నగరపాలక సంస్థ పరిధిలోని వరద బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ప్రజలను కోరారు. నగరంలోని 17 ప్రాంతాల్లో ఈ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

1. పోస్టల్ కాలనీ లోని పార్వతీపురం, నగరపాలక సంస్థ పాఠశాల.
2. మంగళం తుడా క్వార్టర్స్ వద్ద గల ఎం.పి.పి స్కూల్.
3. కొత్తపల్లి, ప్రైమరీ స్కూల్.
4. కోరమేనుగుంట రాజీవ్ గాంధీ స్కూల్.
5. ఆర్.ఎస్. ఇంగ్లీష్ మీడియం స్కూల్.
6. మధురానగర్ లోని ఎం.సి.యు.పి.స్కూల్,
7. మధురానగర్ లోని ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం స్కూల్.
8. సంజయ్ గాంధీ కాలనీ లోని ఎం.యు.పి స్కూల్.
9. సత్యనారాయణ పురం లోని జడ్పీ స్కూల్.
10. కెనడి నగర్ లోని డి.అడిక్షన్ సెంటర్.
11. ఎర్రమిట్ట లోని రత్నం, చైతన్య స్కూల్.
12. సింగాలగుంట మునిసిపల్ స్కూల్.
13. ఉప్పంగి హరిజనవాడ మునిసిపల్ స్కూల్.
14. యశోదా నగర్ లోని లిటిల్ ఎంజిల్ స్కూల్.
15. బైరాగిపట్టెడ లోని రామానాయుడు స్కూల్.
16. ఎల్.బి.నగర్ లోని కేశవరెడ్డి స్కూల్.
17. వేశాలమ్మ గుడి వీధి లోని ఇందిరా నగర్ స్కూల్.

పైన తెలిపిన అన్ని కేంద్రాలకు ఇన్చార్జి అధికారులను నియమించామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడ్డా హెల్ప్ లైన్ నంబర్లు 0877 2256766, 9000822909 ను సంప్రదించాలని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు.

# డిసెంబరు 13వ తేదీన విజయవాడలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్వరా?ంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ





## స్వరా?ంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలివెళ్లిన వివిధ వర్గాల ప్రజలు జెండా ఊపి బస్సులను సాగనంపిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు, పల్లె వెలుగు బ్యూరో** .......విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో డిసెంబరు 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి స్వరా?ంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్న నేపథ్యంలో జిల్లా నుండి యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పారిశ్రామిక వేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు తదితరులు బస్సుల్లో విజయవాడకు తరలివెళ్లారు.

ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన బస్సులను గురువారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ జెండా ఊపి సాగనంపారు.

ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13వ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్వరా?ంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించనున్నారన్నారు. అక్కడ నిర్వహించనున్న కార్యక్రమానికి జిల్లా నుండి 5 ఆర్టీసీ బస్సుల్లో, 4 టెంపో వాహనాల్లో వివిధ శాఖల సిబ్బంది, వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయ సంఘాల మహిళలు, వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి తగిన పాసులు కూడా కేటాయించడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు అందరు ప్రజాప్రతినిధులకు కూడా ఆహ్వాన పత్రికలు కూడా అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమం నిమిత్తం అక్కడికి వెళ్లే వారి కోసం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 14న జరగబోయేసాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 12 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలో సాగునీటి సంఘాలకు ఈనెల 14న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ జ్యోతిరత్నకుమార్ తెలిపారు. మండలంలోని మైనర్ ఇరిగేషన్ కేసీ కెనాల్ తెలుగు గంగా ఆయకట్టు కింద మొత్తం 14 నీటి సంఘాలు ఉన్నాయన్నారు. అలాగే 116 టీసీలు గుర్తించడం జరిగిందన్నారు. సాగునీటి సంఘాలు టిసి లకు ఈనెల 14న ఎన్నికలు నిర్వహించనున్నాము. కేసీ కెనాల్ 6, తెలుగు గంగ 5, మైనర్ ఇరిగేషన్ 3 సంఘాలకు ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ప్రభుత్వ శాఖల అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# 2025 జనవరి 8 వరకు రెవిన్యూ సదస్సులు తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి

## ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తాం తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఎస్సీ కాలనీలో పర్యటించిన తాసిల్దార్ జ్యోతి రత్నకుమార్

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 12 పల్లె వెలుగు** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా

భూమిసంబంధిత సమస్యలపై రెవిన్యూ సదస్సులో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మండలంలో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. మండలంలోని ఓబులంపల్లి గ్రామంలోనిర్వహించిన రెవెన్యూ సదస్సులోతాసిల్దార్ వీఆర్వోలు, ఆర్ఐ, మండల సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి మాట్లాడుతూ రైతుల యొక్క భూహక్కును రైతులు పొందేందుకు ఆన్లైన్, అడంగల్,ఆర్వోఆర్ లలో పొరపాట్లకు తావు లేకుండా అలాగే వారి యొక్క భూములను వారికే చెందాలనే ఉద్దేశంతో రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు.ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని చుక్కల భూములు,ఎండోమెంట్, ఇనామ్, భూముల పరిష్కారానికి క ృషి చేస్తామన్నారు. వారసత్వపు ఆస్తిని బాగా పరిష్కారాల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకుని రెవెన్యూ రికార్డులలో పేరు నమోదు చేసుకొనుటకు, రెవెన్యూ రికార్డులలో పట్టాదారుల పేర్లు తప్పులు ఉన్నయెడల సరిచేయుట కొరకు,సర్వే నెంబర్ సబ్ డివిజన్లో తప్పులు ఉన్నా, వాటిని సవరణ కొరకు అలాగేప్రజలకు అవసరమైన కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాల కొరకుప్రతి ఒక్కరూ గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

ఈ సందరరేగా ప్రజలు రైతులు లబ్ధిదారులు తమ భూ సంబంధిత సమస్యలపై అధికారులకు అర్జీలు సమర్పించారు. అలాగే భూ సంబంధిత సమస్యలు వన్ బి అడంగల్ గురించి కొందరు దరఖాస్తు చేయగా డిజిటల్ సైన్ చేసి వారికి వన్ బి అడంగల్ ఇవ్వటం జరిగిందన్నారు. ఈనెల 6న క ృషా?పురం గ్రామం నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభించడం జరిగిందని జనవరి 8 వరకురెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి గోపనపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ లో పర్యటించారు అక్కడ పారిశుద్ధ్యం, తదితర సమస్యలు ఏమైనా ఉన్నాయనిఅక్కడ ప్రజలను అడిగితెలుసుకున్నారు.పారిశుద్ధం పై సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. గ ృహ నిర్మాణ శాఖకు సంబంధించి పక్కా ఇళ్ల కోసం కొందరు లబ్ధిదారులు అడగడం జరిగిందని ఆ సమస్యను కూడా గ ృహ నిర్మాణ శాఖ అధికారుల ద ృష్టికి తీసుకువెళ్తానన్నారు.

ఓబులంపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను తాసిల్దార్ జ్యోతిరత్నకుమారి వీఆర్వో పరమేశ్వర్ రెడ్డి తనిఖీ చేశారు. పిల్లల హాజరు, పౌష్టికాహారం పై అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన పౌష్టికాహారాన్ని ఈ సందరరేగా అందించాలని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కిషోర్, సర్వేర్లు, రెవిన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు రైతులు ఉన్నారు





# నమో ఆదాని సేవలో కూటమి ప్రభుత్వం ప్రజలకు తప్పని విద్యుత్ ఛార్జీల భారం



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 12 . పల్లె వెలుగు** :నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్లో నంద్యాల లారీ హమాలి యూనియన్ శాఖ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేసుకోవాలని,స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని, సెకి సంస్థ తో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేసుకొని అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యుత్ బిల్లులను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి వెంకట లింగం, పట్టణ నాయకులు జైలాన్ , ప్రజాసంఘాల నాయకులు సుబ్బారావు, నరసింహ, వెంకట్రావు, లినాగరాజు, షఫీ లతోపాటు మరో 50 మంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి వెంకట లింగంలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ, అధాని సేవలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఉందని, ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చిన ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకునే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవడం వలన ప్రజల పైన విద్యుత్ సర్చార్జీలు చార్జీల పేరుతో మరో 25 ఏళ్ల పాటు లక్ష కోట్లకు పైగా విద్యుత్ బారాలను ప్రజల పైన మోపాలని చూడడం దుర్మార్గమని, నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల పైన చిత్తశుద్ధి ఉంటే ప్రజల పైన విద్యుత్ భారాలను పడకుండా చూడాలని, సెకి సంస్థతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని,ఇప్పటికే 14 వేల కోట్లకు పైగా వేసిన విద్యుత్ బారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో హామి ఇచ్చిన విధంగా కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అని పిలుపునిచ్చిన విధంగా స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, విద్యుత్ సర్చార్జీలు,ట్రూ అప్ చార్జీల పేరుతో వేస్తున్న భారాలను ఉపసంహరించుకోవాలని, అదాని పై వస్తున్న అవినీతి ఆరోపణల పై విచారణ చేపట్టి, అవినీతికి పాల్పడిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే కాలంలో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి ఐసీడీఎస్ పీడీ లీలావతి





**మహానంది డిసెంబర్ 12 పల్లె వెలుగు** బాల్య వివాహాలతో బాలికల జీవితం అస్తవ్యస్తం అవుతుందని,బాల్య వివాహాలను అరికట్టాలని ఐసీడీఎస్ పీడీ లీలావతి పేర్కొన్నారు.గురువారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో " కిశోరీ వికాసం " మండల స్థాయి శిక్షకుల శిక్షణ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.బాల్య వివాహాల వల్ల బాలికల బంగారు భవిష్యత్తుకు భంగం వాటిల్లుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో జరిగే బాల్య వివాహాలను అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఏ గ్రామాల్లోనైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చి బాలిక జీవితాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.బాలికను బాగా చదివించి వాళ్లను ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేద్దామన్నారు.జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతూ బాలికల వయస్సు పెళ్లి వస్సు 18 సంవత్సరాలు అని,బాల్యవివాహాలవల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు,బాలికల తల్లిదండ్రులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు.ప్రస్తుత సమాజంలో బాలికలకు అన్ని రంగాల్లో ప్రభుత్వాలు సమాన హక్కులు,అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు.వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాలికలు ఉన్నత స్థాయిలో ఉండేందుకు కృషిచేయాలని సూచించారు.బాలికలకు,మహిళలకు మనం ఉన్న పరిధిలో ఆపదలు సంభవిస్తే రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఆడపిల్లలను చదువుతోపాటు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు.అనంతరం బాల్య వివాహాల చట్టాలపై అవగాహన కల్పించారు.డాక్టర్ వేణు కార్తీక్ మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.సమతుల్యత ఆహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు.ఈ

కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్.కవిత,ఎంపీడీవో మహబూబ్ దౌల,ఈవోఆర్డి నాగేంద్రుడు,ఎంఈఓ రామసుబ్బయ్య, డాక్టర్ వెంకటరెడ్డి ఎం పి హెచ్ ఓ హుసేన్ రెడ్డి,ఉపాధ్యాయులు మహిళా సంరక్షణ కార్యదర్శులు,వెలేౕరే అసిస్టెంట్లు,అంగన్వాడి టీచర్లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బాడ్మింటన్ కప్ లో తృతీయ స్థానం



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 12 . పల్లె వెలుగు** నంద్యాల నెరవాడ సమీపంలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి వై. జతేన్ జాతీయ ఫెడరేషన్ బాల్ బాడ్మింటన్ కప్ నందు తృతీయ స్థానం సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డా.. యంవి. సుబ్రహ్మణ్య తెలిపారు ఈనెల 6 నుండి 8 వరకు కుశాల్ నగర్ (కరా?టక) లోక నిర్వహించిన శ్రవ ఫెడరేషన్ (జాతీయ) కప్ నందు కళాశాలకు చెండిన మొదటి సం సిఎస్సి డేటాగిన్స్ విభాగానికి చెందిన జతిన్ ఆంధ్ర రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ టీమ్ తరుపున ప్రాతినిధ్యం వహించి అత్యంత ప్రతిభ కనభరచి ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ టీమ్ తృతీయ స్థానం సాధించారన్నారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన అభినందన సభలు జతిన్ ను కళాశాల యం. డి. శివరాం అభినందించారు ఈ కార్య క్రమానికి విభాగాధి పతి శేషయ్య మరియు పి.డి. చందరెడ్డి మరియు ఆధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గోన్నారు

## విశ్వహిందూ పరిషత్ మహానంది కండ ముఖ్య కార్యకర్తల సమావేశం



సిరివెళ్ల మండల పరిధిలోని గోవింద పల్లె గోవిందానంద ఆశ్రమం నందు మహానంది కండ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 2025 జనవరి 5వ తారీఖు విజయవాడలో జరిగే హైందవ శంఖారావం గురించి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్క హిందూ కుటుంబాన్ని కి తెలిసే విధంగా కరపత్రం స్టిక్కర్ అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నంద్యాల కర్నూల్ విభాగ్ సహకార్యవాక రామాంజనేయులు మాట్లాడుతూ ప్రపంచానికి జ్ఞానాన్ని ప్రసాదించే దేశం మనది. ధర్మాన్ని రక్షించడానికి ధర్మ రక్షకులుగా బాధ్యతగా పనిచేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వైవి రామయ్య, సిరివెళ్ల ప్రకండ సహకార దర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి, బజరంగదళ్ నంద్యాల జిల్లా సంయోజక్ నాగిరెడ్డి, సాహసంయోజక్ రాజశేఖర్ రెడ్డి, సిరివెళ్ల ప్రకండఉపాధ్యక్షుడు పార్వతీశం, బజరంగ్ ప్రకండ సంయోజక్ చంద్ర, కాశయ్య, నిరంజన్, శివ ప్రసాద్, రమణ, ప్రసాద్ తదితర కార్యకర్తలందరూ పాల్గొన్నారు.

# రైతుల కష్టాలను తీర్చలేని కూటమి ప్రభుత్వం





### ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ ఏరియాలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయండి పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**కర్నూలు పల్లె వెలుగు** .....రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్న నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.

ఈరోజు కల్లూరు మండలం : రేమదూరు గ్రామంలో రైతుల కష్టాలు కూటమి ప్రభుత్వం వచ్చాక మద్దతు ధర అందక అల్లాడుతున్న అన్నదాతకి అండగా వైయస్సార్సీపి ఉంటుందని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి

పరిపాలించే నాయకుడు పరిపాలించే ప్రభుత్వం రైతుల గురించి ఆలోచిస్తే కచ్చితంగా రైతుకు న్యాయం జరుగుతుంది..కేవలం ఎలక్షన్లలో మాటలు చెప్పి ఓట్లు వేపించుకొని అయిపోయిన తర్వాత ప్రజలను మరిచిపోయే నాయకులు ప్రభుత్వాలు ఉన్నప్పుడు రైతుల పరిస్థితి ఇలాగే ఉంటుంది..మా నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అయితే ఐదు సంవత్సరాలు చెప్పిన మాట మీద నిలబడడం జరిగింది...ఏ పంట పండించినా కూడా గిట్టుబాటు ధర లేకపోతే (రైతు భరోసా కేంద్రం) %=దీఖ% ద్వారా ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ ఏరియాలో రైతు భరోసా కేంద్రాలు పెట్టడం జరిగింది. దీని ద్వారా ఏ పంట పండించిన ఏ పార్టీ కి సంబంధం లేకుండా గిట్టుబాటు ధర కల్పించిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లు పెట్టీ మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొన్న తర్వాత ప్రజలతో నాకు ఏమీ అవసరం లేదు అనే ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉంది..అంతక ముందు కూడా ఒకసారి చరిత్ర చూసుకుంటే చంద్రబాబు పరిపాలనలలో కూడా 1999 నుండి 2004 వరకు కూడా రైతులకు గిట్టుబాటు ధర లేని పరిస్థితి..

మళ్లీ 2014 నుంచి 2019 వరకు అదే పరిస్థితి చంద్రబాబు పరిపాలన ఉంటే మాత్రం ప్రజలు ఇబ్బంది పడతారు అని అందరికీ తెలుసు..

కానీ రైతులు ఇబ్బంది పడుతున్న నష్టం జరిగిన కూడా తడిసిన ధాన్యాన్ని కోనని పరిస్థితి పంట పండి కూడా వర్షాలకు పంట తడిసి మొలకలు వచ్చిన కొనని పరిస్థితి..

మా వైయస్సార్సీపీ ప్రభుత్వంలో రైతులకు చెప్పిన మాట ప్రకారం వారికి అందరికీ కూడా ఇబ్బంది లేకుండా గిట్టుబాటు ధర కల్పించింది వైసీపీ ప్రభుత్వం అని అన్నారు...

ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం గ్రామ నాయకులు, రైతులు ,పాల్గొన్నారు

## నీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం

### -పకడ్బందీగా ఎన్నికలు నిర్వహిస్తాం... తహసీల్దార్ ఉమారాణి






**కొత్తపల్లి : డిసెంబర్ 12 పల్లె వెలుగు** . మండలంలో జరిగే నీటిసంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని, పకడ్బందీగా ఎన్నికలు నిర్వహిస్తామని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. గురువారం మండలంలోని గోకవరం, కొత్తపల్లి, గువ్వలకుంట్ల, శివపురం గ్రామాలలోని పోలింగ్ బూత్లకు పరిశీలించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ రేపు మండలంలోని ఆయకట్టు గ్రామాలలో నీటిసంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో వాటర్యూజర్అసోసీయేషన్(డబ్ల్యూయుఎ)లో 6 విభాగాలకు గాను టెరిటోరియల్కాన్సియస్(టీసీ)54 ఉన్నాయని వాటిని బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు చేపడుతున్నామన్నారు. ఈ ఎన్నికల కోసం గోకవరం -3, కొత్తపల్లి-1, గువ్వలకుంట్ల-1, శివపురం-1లలో బూత్లు ఏర్పాటు చేశామన్నారు. మండలంలో మొత్తం 4000 మంది ఓటర్లు ఎన్నికలలో పాల్గొననున్నారన్నారు. ఈ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు 200 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై గ్రామాలలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించామన్నారు. ప్రతి అధికారి ఎన్నికలను ప్రశాంతంగా జరిగేవిధంగా పనిచేయాలని సూచించారు. ఆమె వెంట డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుకు బేడీలు వేయాల్సిన అవసరం ఏమొచ్చింది?.. సీఎం రేవంత్ సీరియస్



**హైదరాబాద్ చీఫ్ బ్యూరో డిసెంబర్ 12 పల్లె వెలుగు** . లగచర్ల దాడి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతు హీర్యానాయక్‌కు సంగారెడ్డి జైలులో వైద్య పరీక్షల సమయంలో ఛాతీనొప్పి వచ్చింది. జైలు నుంచి ఆస్పత్రికి తరలిస్తుండగా రైతు ఈర్యానాయక్‌కు బేడీలు వేసి తీసుకెళ్లిన ఘటనపై సీఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు..

రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడిన సీఎం.. ఘటనపై ఆరా తీశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

ఛాతీనొప్పి రావడంతో రైతు ఈర్యానాయక్‌కు మొదట సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించారు. హీర్యానాయక్ ఆరోగ్యం నిలకడగా ఉందని.. మెరుగైన చికిత్స కోసం పంజాగుట్ట నిమ్స్‌కు తరలించారు. నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో రైతుకు చికిత్స అందిస్తున్నారు. హీర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు..

# ఉపాధి' నిధులున్నా బిల్లులు ఎందుకు చెల్లించట్లేదు?:

## సీఎం చంద్రబాబు ఆగ్రహం

**అమరావతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 12 పల్లె వెలుగు** రానున్న 3 నెలల్లో ప్రతి పింఛన్‌ను జిల్లా కలెక్టర్లు పరిశీలించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. చాలామంది అనర్హులకు పింఛన్లు వెళు_న్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన వ్యాఖ్యలకు ఆయన ఈ విధంగా స్పందించారు..

సచివాలయంలో రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని డిమాండ్‌కు అనుగుణంగా నిర్వహించాలన్నారు. వంద రోజుల పనిదినాలు సరిగా నిర్వహిస్తే మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందని చెప్పారు. కానీ పని దినాలు, మెటీరియల్ కాంపోనెంట్‌ను పూర్తి చేయలేకపోతున్నారని సీఎం అన్నారు.

పల్లె పండగలో 14.8 శాతమే పనులు చేశారన్నారు. ఇంకా నెలన్నర సమయమే ఉందని గుర్తుచేశారు. అల్లూరి జిల్లాలో 54 శాతమైతే.. మరో జిల్లాలో 1.6 శాతమే పనులు కావడంపై సీఎం ప్రశ్నించారు. పని పూర్తయ్యాక బిల్లులు ఎందుకు చెల్లించట్లేదని అడిగారు. కలెక్టర్లు ఎందుకు నిర్లిప్తంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి వద్ద ఉపాధి హామీ డబ్బులున్నా బిల్లులు ఎందుకు చెల్లించట్లేదని ప్రశ్నించారు..

'జల్‌జీవన్ మిషన్‌ను గత ప్రభుత్వం దెబ్బతీసింది. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం తిరిగి ప్రారంభించాం. కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులుంటే వారికీ పింఛన్ ఇవ్వాలి. సదరం ధ్రువీకరణ పత్రాలను అర్హులకే దక్కేలా చూడాలి. రాజధాని అమరావతి వేగంగా అభివ ృద్ధి చెందే నగరం. విజయవాడ, గుంటూరు వంటివి అమరావతిలో కలిసిపోతాయి. పట్టణీకరణ



పెరుగుతున్న ద ృష్ట్యా నిరంతరాయంగా ప్రణాళికలుండాలి. ఔటర్ రింగ్‌రోడ్డు వెలుపల మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి. స్వచ్ఛాంధ్రలో భాగంగా పచ్చదనాన్ని పెంచేలా చూడాలి. స్వచ్ఛతే-శుభ్రత అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. గత ప్రభుత్వం 82 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వదిలి వెళ్లింది. చెత్త తొలగించే పనులు వేగంగా పూర్తి చేయాలి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## మొబైలు ఫోన్ ఇవ్వనందుకు తల్లిపై కొడుకు కత్తితో దాడి



**శ్రీ సత్యసాయి జిల్లా. చీఫ్ బ్యూరో డిసెంబర్ 12 పల్లె వెలుగు** కదిరి పట్టణంలో తల్లిపై కొడుకు కత్తితో దాడి ఫ్రీ ఫైర్ గేమ్ ఆడుతున్న సమయంలో ఫోన్లో డేటా అయిపోయిందని తల్లిని మొబైల్ అడిగినందుకు తల్లి ఫోన్ ఇవ్వలేదని తల్లి నిద్రిస్తున్న సమయంలో కొడుకు తల్లి మీద ఉన్న కోపంలో కత్తితో గొంతు పై దాడి చేయడం జరిగింది. పిల్లలకు మనము ఫోన్ ఇచ్చి చెడగొడుతున్నాం. బయటికి వెళ్లి ఆడుకోవాల్సిన వయసులో ఇంట్లో కూర్చుని ఫోను నొక్కుకుంటూ ఫ్రీ ఫైర్ పబ్జి లాంటి గేమ్స్ ఆడుతూ వాళ్ళ మానసిక పరిస్థితి చాలా దెబ్బతింటుంది. అలాంటి సమయంలో మనం ఏది అడిగినా వాళ్ళు చాలా కోపంగా తీసుకుంటారు. అందుకే పిల్లలకు ఫోన్ నుండి చాలా దూరంగా పెట్టాలి.

## రాజ్యసభకు చిరంజీవి..!



**న్యూఢిల్లీ చీఫ్ బ్యూరో డిసెంబర్ 12 పల్లె వెలుగు** ప్రస్తుతం 4 రాజ్యసభ స్థానాలు రాష్ట్రపతి కోటాలో ఖాళీగా ఉన్నాయి. జూలై 14న ఖాళీ అయిన ఈ స్థానాలను జనవరి 14లోపు పూరించాలి. అయితే ఇందులో ఒక స్థానానికి మెగాస్టార్ చిరంజీవి పేరు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

## గ్రామ సచివాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, టిడిపి నేత మండ్రా.



**నందికొట్కూరు డిసెంబర్ 12 పల్లె వెలుగు** నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల,వడ్డెమాన్ గ్రామాలలో గురువారం నూతన గ్రామ సచివాలయాల అధికారులు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివ నంద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలోని నూతన సచివాలయాలను ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టిడిపి నేత మండ్రా శివానంద రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, గ్రామ సర్పంచ్ రామచంద్రుడు,మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి,సత్యం రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, ఆలీ ఉసేన్, మూర్తు జావలి, సర్వోత్తమ్ రెడ్డి,సర్పంచ్ దామోదర్ రెడ్డి,ఖాతా రమేష్ రెడ్డి,వెంకటేశ్వర్లు యాదవ్,రవి యాదవ్,రఘు రెడ్డి,



పల్చాని మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ యశోద, బాల మద్దయ్య, నక్కల మద్దిలేటి, అంజి బాబు, క ృష? శివ శంకర్, వెంకటేష్, సవారయ్య, నరసన్న గౌడ్, మరియు వివిధ శాఖల అధికారులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి ఎస్ ఐ హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచితం మేగా వైద్య శిబిరం..

## 14న రక్తదాన శిబిరం.

**నందికొట్కూరు డిసెంబర్ 12 పల్లె వెలుగు** పట్టణంలోని సీఎస్ఐ హై స్కూల్( 1981,91) విద్యా సంవత్సరంలో హైస్కూల్ నందు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈనెల 14న స్థానిక హైస్కూల్లో ఉచిత మేగా వైద్య శిబిరం మరియు రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు శ్రీధర్ రెడ్డి, నెట్టారి సతీష్ , వాసు రత్నాకర్లు గురువారం.తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల పరిధిలో పేదలకు ,మధ్యతరగతి,రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఈసీజీ ,టుడీ ఎకో,కంటి పరీక్షలు, బీపీ ,షుగర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. శిబిరంలో అన్ని సేవలు ఉచితంగా చేయబడునున్నారు. కర్నూల్ పట్టణంలోని ప్రముఖ వైద్యశాలల్లో పనిచేస్తున్న వైద్య నిపుణులు ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొంటున్నారు. నందికొట్కూరు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్వ విద్యార్థులు వాసు ,రత్నాకర్ సతీష్ ,శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు కోరారు.

## కే.సి. కెనాల్ లో మొసలి కలకలం





**పాములపాడు డిసెంబరు 12 పల్లె వెలుగు** పాములపాడు మండలంలోని, బానకచర్ల గ్రామం దగ్గర నిప్పుల వాగుపైన కేసీ కెనాల్ ప్రాంతంలో మొసలి ఉన్నట్లు సంచరిస్తున్నట్లు సైనిక రైతులు తెలిపారు మొసలినని చూసిన రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలిసిన వెంటనే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్- ఎం.సుజాత, ఫారెస్ట్ రెస్క్యూ టిమ్ ఆఫీసర్- సాహెబ్ పీరా, వారి సిబ్బందితో కలిసి , కేసీ.కెనాల్ లో మొసలి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కేసి. కెనాల్ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని, మొసలిని పట్టుకోవడానికి సాధ్యం కాదని, నీటి ప్రవాహం తగ్గిన తర్వాత వచ్చి పరిశీలిస్తామని, అప్పుడు ఆ ప్రాంతంలోనే ఉన్నట్లయితే పట్టుకుంటామని తెలియజేశారు కేసీ కెనాల్ పరివాహక ప్రాంత ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. వారి వెంట ఫారెస్ట్ సిబ్బంది వెంకటేశ్వర్లు, రాము, భూపాల్, రవి, తదితర మరియు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి-డి.ఎస్.పి




**పాములపాడు డిసెంబర్ 12 (నంది పత్రిక):-** పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో నంద్యాల జిల్లా ఎస్పీ- అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ఆత్మకూరు డి.ఎస్.పి- ఆర్. రామంజి నాయక్, ఆత్మకూరు రూరల్ సిఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్ఐ-కె. సురేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి, సమాజంలో జరిగే నేరాలు- ఘోరాలు గురించి, మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా డీఎస్పీ- ఆర్. రామాంజి నాయక్, సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- కే.సురేష్ బాబు లు గ్రామస్థులతో మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవపడరాదని, భూతగదాలు, అస్థిపంపకాలు, అక్రమసంబంధాలు గొడవలకు దారితీస్తున్నాయని, ఏదేని సమస్య ఉన్న సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు.

మత్తుపదార్థాలు, గంజాయి వాడకం వల్ల అవగాహన లోపం, స్వల్పకాలిక జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత మరియు సమన్వయం కోల్పోవడం, విచక్షణ కోల్పోవడం, ప్రమాదాల ప్రమాదం పెరగడ, ప్రేరణ కోల్పోవడం, ఆందోళన, భయాందోళనలు, మరియు మతిస్థిమితం, భ్రాంతులు వంటివి కలుగుతాయన్నారు.

ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పిల్లలు సెల్ ఫోన్ వాడకం ఎక్కువైందని, తల్లిదండ్రులు కనిపెట్టుకోవాలని, ఏదైనా ఆన్లైన్ క్లాస్ ఇతర అవసరతలు, ఎవరితోనైనా మాట్లాడలన్న మీ సమక్షంలోనే పిల్లలు సెల్ ఫోన్ వాడాలని, ప్రత్యేకంగా రూంలో సెల్ ఫోన్, ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని, మంచి పద్ధతులు పిల్లలకు నేర్పించాలన్నారు

ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్ ల వలన నష్టపోతున్నారని, వీటికి దూరంగా ప్రజలు ఉండాలన్నారు.

బాల్య వివాహాల చేయడం వలన పిల్లల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని, ఇది చట్టరీరమన్నారు.

ఇటీవల కాలంలో కూలీలు ప్రయాణించే ఆటోల ఆక్సిడెంట్స్ జరిగి కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున అధిక సంఖ్యలో కూలీలు ప్రయాణించరాదని,

రోడ్డు భద్రతకు సంబంధించి పంచసూత్రాలు
ఏ. హెల్మెట్ ధరించాలి.
బి.సీట్ బెల్ట్ ధరించాలి,
సి. ఓవర్ లోడ్ ఆటోల్లో ప్రయాణించకూడదనీ,
డి. డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని,
ఈ. సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు

మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితులలో మోటార్ సైకిల్ ఇవ్వరాదని, ఇచ్చిన యెడల పెద్దలపై కేసులు నమోదు చేస్తామని, ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని,

ఆత్మహత్యలు చేసుకోని అటువైవు, ఇటువైపు కుటుంబాలకు తీరనిలోటు కలిగించరాదని, ఏదైనా బ్రతికి సాధించాలని అన్నారు.

డయల్ 100, 112, 1930, 1972 ల యొక్క ప్రాముఖ్యత గురించి,

గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తెలియజేశారు.



## స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ప్రారంభోత్సవానికి తరలివెళ్లిన జిల్లా ప్రతినిధులు..!



**కడప, చీఫ్ బ్యూరో డిసెంబరు 12 : పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం విజయవాడలో స్వరా?ంధ్ర విజన్ డాక్యుమెంట్ -2047 విడుదల కార్యక్రమంలో పాల్గొనేందుకు.. జిల్లా నుండి వివిధ శాఖలకు చెందిన ప్రతినిధులు విజయవాడకు తరలి వెళ్లారు.

గురువారం మధ్యాహ్నం కడప కలెక్టరేట్ వద్ద.. వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖులతో బయలుదేరిన బస్సులను జేసీ అదితిసింగ్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తలపెట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి జిల్లా నుంచి 9 బస్సుల్లో వివిధ రంగాలకు చెందిన సుమారు 340 మంది ప్రతినిధులను పంపిస్తున్నామన్నారు. వీరితో పాటు ఆయా రంగాల్లో ప్రముఖులు, నిపుణులను కూడా ఇతర వాహనాల్లో రాజధానికి పంపించండం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వర రావు, డిఆర్డీఏ ఆనంద్ నాయక్, పర్యాటక శాఖ అధికారి సురేష్, పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణఆంధ్ర 2047 విజన్ ఆవిష్కరణ కార్యక్రమ నిమిత్తం జెండా ఊపి బస్సులను ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్

## జిల్లా నుంచి ఆరు బస్సులలో బయలుదేరిన 300 మంది ఉద్యోగులు, రైతులు

నంద్యాల బ్యూరో. డిసెంబర్ 12 . పల్లె వెలుగు ):ఈనెల 13న విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే స్వర? ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొను నిమిత్తం గురువారం మధ్యాహ్నం జిల్లా నుంచి బయలుదేరిన బస్సులను జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్ జెండా ఊపి ప్రారంభించారు.లి

ఆంధ్రప్రదేశ్ ప్రగతికి మార్గదర్శకమైన స్వర? ఆంధ్ర 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని 13న ఉదయం 10 గంటలకు విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా నుంచి వివిధ శాఖలకు సంబంధించిన 300 మంది ఉద్యోగులు, ఆదర్శ రైతులు ఆరు బస్సులలో బయలుదేరి వెళ్లారు. ఈ సందరరేగా ఉద్యోగులు, సిబ్బంది, రైతులను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం యొక్క శాశ్వతమైన అభివ ృద్ధికి, సుసంపన్నమైన భవిష్యత్తుకు ఈ విప్లవాత్మక స్వర? ఆంధ్ర ప్రణాళిక ఒక దిశా నిర్దేశం చేస్తుందన్నారు. 2047 నాటికి అభివ ృద్ధి చెందిన నవ్య ఆంధ్రప్రదేశ్ ను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అత్యంత ముఖ్యమైన లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి



ఒక్కరూ భాగస్వాములు కావాలని జేసి పేర్కొన్నారు. అనంతరం బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, డిఆర్డియ్యే పిడి శ్రీధర్ రెడ్డి, సిపిఓ వేణుగోపాల్, కలెక్టరేట్ ఏఓ రవికుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై విచ్చలవిడిగా వాహనాలను నిలుపుదల చేస్తే చర్యలు తప్పవు.

## అర్బన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి.



నందికొట్కూరు డిసెంబర్ 12 పల్లె వెలుగు నందికొట్కూరు పట్టణంలో రోడ్లపై వాహనాలను విచ్చలవిడిగా నిలుపుదల చేస్తూ పార్కింగ్ చేయడం, చిరు వ్యాపారులు రోడ్లపై తోపుడు బండ్లు పెట్టుకొని క్రయ విక్రయాలు కొనసాగిస్తూ, దుకాణ సముదాయం ముందు దుకాణ ధరలు తమ వస్తువులను రోడ్లపై పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగించే వారిపై చర్యలు తప్పవని సీఐ వై.ప్రవీణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం పట్టణంలో కేజీ రహదారి మరియు పటేల్ సెంటర్ నుండి పగిడాల రోడ్డు మార్గంలో చిరు వ్యాపార నిర్వాహకులకు, వ్యాపార సముదాయ నిర్వాహకులకు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సమస్యపై సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ చంద్రశేఖర్ తో కలిసి అవగాహన కల్పించారు. రోడ్లపై వాహనాలను నిలుపుదల చేయరాదని, వ్యాపార సముదాల ముందు నిర్వాహకులు వస్తువులను రోడ్లపై అడ్డంగా పెట్టి వ్యాపారాలు నిర్వహించరాదన్నారు. చిరు వ్యాపారులు కూడా రోడ్లపైనే తన వ్యాపారాలను కొనసాగిస్తూ వాహన రాకపోకలకు ఇబ్బంది కలిగించరాదని సూచించారు. వాహన రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ ట్రాఫిక్ సమస్య ఏర్పరిచే వారిపై చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



జూపాడుబంగ్లా డిసెంబర్ 12 పల్లె వెలుగు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలను పేద ప్రజల జీవనోపాదులను మెరుగుపడుచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా క ృషి చేస్తుందని ఎంపీడీవో డి గోపిక ృష? అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివ ృద్ధి, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ నిధులతో సుస్థిరాభివ ృద్ధి లక్ష్యాల స్థానికీకరణలపై మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు శిక్షణా తరగతులను గురువారం ప్రారంభించారు. ఈ సందరరేగా ఎంపీడీవో డి. గోపిక ృష? మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి భారత ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిరాభివ ృద్ధి లక్ష్యాలను2030 నాటికి పూర్తయ్యేలా అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో క ృషి చేయాలన్నారు. ఆయా గ్రామాల అభివ ృద్ధి కోసం పారిశుద్ధ్య పనుల నిర్వహణ కోసం గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు, స్థానిక వనరులు సౌకర్యాలు కల్పన తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి. సువర?మ్మ, ఎంపీటీసీలు ,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. నాగేంద్రబాబు, పంచాయతీరాజ్ ఏఈ బషీర్, డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, పంచాయతీ కార్యదర్శి పి తిమ్మప్ప, ఏపీవో గౌరీ బాయ్, హౌసింగ్ ఏఈ జ్యోతి, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి



కొత్తపల్లి: డిసెంబర్ 12 పల్లె వెలుగు మండలంలోని గ్రామాల అభివ ృద్ధికి ప్రతి అధికారి ప్రజా ప్రతినిధులు పరస్పర సహకారంతో క ృషి చేయాలని ఎంపీపీ కిచ్చన్న గారి కుసుమలత జడ్పిటిసి సోమన సుధాకర్ రెడ్డి ఎంపీడీవో దాసరి మేరి అన్నారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశ భవనం నందు అధికారులు సర్పంచులతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అందరూ సమన్వయంతో గ్రామాల అభివ ృద్ధికి పనిచేయాలన్నారు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన ఏ విధంగా చేయాలని ప్రణాళికను రూపొందించాలన్నారు గ్రామాల్లో ఉన్న వనరులను బట్టి అత్యంత ప్రాధాన్యత గల అవసరాలను నిర?యించాలి గ్రామ పంచాయతీలను క్రియశీల కంగా ఎలా చేయాలి అన్న ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు గ్రామాలలో మరుగుదొడ్లు రక్షిత త్రాగునీరు నిరంతర విద్యుత్ సదుపాయం గ ృహ వసతి ప్రతి కుటుంబానికి జీవనోపాధి అవకాశాలు సూక్ష్మ సంస్థల సదుపాయాల కల్పన స్వయం సహాయక సంఘ సభ్యులు యువకులు బ్యాంక్ మార్కెటింగ్ అనుసంధానంతో కూడిన గ్రామీణ సూక్ష్మ సంస్థల అభివ ృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు కార్యక్రమంలో తహసిల్దార్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు




## ఓటర్లకు అవగాహన కల్పించకుండా ఓట్లు ఎలా నిర్వహిస్తారు

కొత్తపల్లి: డిసెంబర్ 12 పల్లె వెలుగు నీటి సంఘాల ఎన్నికలపై గ్రామాలలో ఉన్న ఓటర్లకు అసలు అవగాహన కల్పించకుండా ఓట్లు ఎలా నిర్వహిస్తారాని జెడ్పిటిసి సభ్యుడు సోమల సుధాకర్ రెడ్డి అన్నారు గురువారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 4,000 మందికి పైగా రైతులు నీటి సంఘాల ఎన్నికలలో వారి ఓటు హక్కును వినియోగించుకొనున్నారు అయితే అధికారులు ఈ ఎన్నికలపై వారికి ఎటువంటి అవగాహన కల్పించకుండా అసలు నీటి సంఘాల ఎన్నికలు ఉన్నాయా అన్న సందిగ్ధన్ లో రైతులు ఉన్నారన్నారు ఓటర్లు ఏ విధంగా ఓటు వేయాలి ఏ బూతులో ఓటు వినియోగించుకోవాలి అన్న విషయాలపై ఓటర్లకు అవగాహన కల్పించకుండా అధికారులు ఎన్నికల ఏర్పాట్లు ఎలా చేస్తారని ప్రశ్నించారు గ్రామాల్లో సాగునీటి సరఫరాలో కొత్త ప్రాజెక్టుల నిర్మాణం ఇంకా ఎన్నో సమస్యలు ఉన్న వాటిని తీర్చేవారు ఎవరు అని తెలియకుండా ఎలా ఓట్లు వేయాలని అన్నారు ఈ ఎన్నికలు కేవలం తెలుగుదేశం నాయకుల కోసమే నిర్వహిస్తున్న అన్నట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు

# కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు,2 పెద్ద గొర్రెల మృతి

## రెండు లక్షలు పైగా నష్టం వాటిల్లిందని వాపోపోతున్న బాధితులు

మహానంది డిసెంబర్ 12 పల్లె వెలుగు కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు,2 పెద్ద గొర్రెలు మ ృతి చెందిన ఘటన గురువారం గాజులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన సాకలి రామక ృష? గొర్రెలు మేపుతూ జీవనం సాగిస్తున్నాడు.పాత శివాలయం వెనక పాకాలలో ఉన్న,గొర్రె పిల్లల వద్ద ఎవరూ లేని సమయంలో వీధి కుక్కలు దాడి చేసి చంపాయని సుమారు రూ.2 లక్షలు దాకా నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయారు.తమని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.ఘటన స్థలానికి పశు వైద్యులు డాక్టర్ శివానంద్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన గొర్రె పిల్లలకు వైద్యం అందించారు.వీఆర్వో జేజి బాబు సంఘటన స్థలాన్ని పరిశీలించి,ఉన్నతాధికారులు,ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్తామన్నారు.



## గీతాజయంతి పల్లకిలో శ్రీకృష్ణుడి విగ్రహ ఊరేగింపు గ్రామోత్సవం.



బేతంచెర్ల డిసెంబర్ 12 పల్లె వెలుగు .గీతాజయంతి సందర్బంగా బేతంచెర్ల పట్టణంలో బుధవారం రాత్రి హిందూ ధర్మ రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నారుల కోలాటం నడుమ, శ్రీక ృష?డు విగ్రహంను పల్లకిలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. పుర వీధుల గుండా జై శ్రీరామ్, అంటూ ఉత్సాహ భరితంగా రామ నామ స్మరణం చేస్తూ,డీజే ల కలర్ ఫుల్ లైటింగ్ తో,భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.జై శ్రీరామ్,జై విశ్వ హిందూ పరిషత్, జై భజరంగ దళ్, జైజై సమరసత ఫౌండేషన్ అంటూ భక్త జన బ ృందం చేసిన, పాడిన భక్తి గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

## ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తున్నాం : సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 12 పల్లె వెలుగు రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిరభేవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో ఆరు నెలలు గడిచింది. నిర్బంధంలో, సంక్షోభంలో, అభద్రతలో గడిపిన ఐదేళ్ల కాలాన్ని ఒక పీడకలగా భావించి తమ అభివ ృద్ధి కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు. బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజల ఆశలను, ఆకాంక్షలను తీర్చేందుకు నేను, నా మంత్రివర్గ సహచరులు క ృషి చేస్తున్నాం. ఈ ఆరు నెలల్లో గాడి తప్పిన వ్యవస్థల్ని సరిదిద్దాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం. సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర?యాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం. 'రాష్ట్రమే ఫస్ట్...ప్రజలే ఫైనల్' అనే నినాదంతో ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నాం. చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి...ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. మీ ఆశీస్సులు, భాగస్వామ్యంతో...స్వరా?ంధ్ర – 2047 విజన్ తో ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ 1 గా నిలబెడతాం.

## ప్రజా ప్రతినిధుల అంకితభావంతోనే గ్రామాల అభివృద్ధి ఎంపీపీ బుగ్గన.



బేతంచెర్ల డిసెంబర్ 12 పల్లె వెలుగు గ్రామాలలో ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేయడంతోనే అభివ ృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు.గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఫజల్ రహమాన్ ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపిటిసిలకు రెండు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా, రెండవ రోజు వివిధ నిధులు వాటి వినియోగంపై అవగాహన కల్పించారు.ప్రజల మౌలిక వసతులు సమకూర్చడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకం ఎంపీపీ అన్నారు. ప్రజా ప్రతినిధులు అంకితభావంతో పని చేస్తేనే, గ్రామాల అభివ ృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రంగస్వామి, కొలుములపల్లె సర్పంచ్చిన్న మద్దమ్మ,గొర్మానకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, సిమెంట్ నగర్ సర్పంచ్ ఎస్తేరమ్మ బుక్కాపురం సర్పంచ్ నాగరాజు, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పిల్లలంటే అంత చులకనా!






**-ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్**

**గిరిజన టీచర్లపై ప్రభుత్వం మొండి వైఖరి**

అమరావతి రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో చదువుతున్న గిరిజన పిల్లలు అంటే ఎందుకు చులకనా అంటూ ప్రభుత్వాని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ నిలదీశారు. గురువారం విజయవాడ మహానగరంలో ధర్నా చౌక్ నందు గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు భారీ ధర్నా చేపట్టారు. ఆ ధర్నాలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ సంఘీభావం తెలిపి సంపూర? మద్దతు తెలిపారు. గిరిజన పిల్లల భవిష్యత్తు వారు పడుతున్న అవస్థల గురించి మీడియా ముందు ప్రసంగించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 191 పాఠశాల కళాశాలలో 1659 ఉపాధ్యాయులు ఉన్నారని ఆ గురుకులంలో లక్షల మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వారి గురించి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఇంతవరకు ఎలాంటి నిర?యం తీసుకోలేదని వారు మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధ్యాయులు శాంతియుతంగా ధర్నా చేపడుతుంటే బడిలో ఉన్న పిల్లలు పాటలు చెప్పేవారు లేక పనులు మానేసుకొని ఇళ్లకు వెళ్లి కూలీ పనులు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు.

గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యాబోధన అందించాల్సిన ఉపాధ్యాయులే రోడ్డుకెక్కి తమ కడుపు కోత కోసం ప్రభుత్వాన్ని నిలదీసేందుకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు గురుకుల విద్యాలయాల్లోని అవుట్ సోర్సింగ్ టీచర్లపై కూటమి సర్కార్ మొండి వైఖరి చూపిస్తూ వారి సమస్యను అర్థం చేసుకొని సకాలంలో పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో అర్థం కావడం లేదన్నారు. టీచర్లు వారి బ్రతుకు కొరకు రోడ్డున పడితే గిరిజన విద్యార్థులు చదువు కోసం వారి తరగతులు గదుల్లో టీచర్ల కోసం ఎదురుచూపులు చూస్తున్నారని అన్నారు. 25 రోజులుగా రాష్ట్రంలోని టీచర్లు నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే గిరిజన పిల్లల బ్రతుకులు ఏమై పోతాయో అని ప్రభుత్వం ఎందుకు గ్రహించలేకపోతుందని అన్నారు.

గిరిజన సంక్షేమ గురుకులాలకు చెందిన 1656 మంది ఔట్సోర్సింగ్ గిరిజన టీచర్లు సమ్మె చేస్తున్నారు వారితో చర్చలు జరిపి సానుకూల పరిష్కార మార్గం చూపించి విరమింప చేయాల్సిన ప్రభుత్వం ఎందుకు విరుద్ధంగా మరింత రెచ్చగొట్టే ధోరణిలో ఆవలంబిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరి వల్ల గిరిజన సంక్షేమ గురుకులాలతో పాటు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. శాసనమండలిలో ఎమ్మెల్సీలు ఎంత చెప్పినా ఏమాత్రం ప్రభుత్వం పట్టించుకోకపోగా గిరిజన విద్యార్థుల పట్ల కనీసం వారి తరగతులు ఎంతవరకు సిలబస్ పూర్తి అయ్యాయో కూడా తెలియకుండా ప్రవర్తించడం గమనార్ధమన్నారు. ఇలాగైతే పదవ తరగతి ఎలా ఉత్తీర?త సాధిస్తారు అని ప్రశ్నించారు. ఎలాగైనా సరే ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజు నాయక్ కోరారు. లేనిపక్షంలో విద్యార్థులకు జరిగే నష్టాన్ని పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.

## శిరివెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ.



**సిరివెళ్లపల్లె వెలుగు నంద్యాల జిల్లా....** నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. ఆర్ వెంకటరమణ శిరివెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికముగా తనిఖీ చేయడమైనది. వైద్యాధికారులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సమయ పాలన తప్పని సరిగా పాటించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ఈ తనిఖీ లో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లోని ఓ పి విభాగాన్ని మరియు అక్కడ వున్నటువంటి రోగులకు, వారికి అందె సేవలు మరియు చికిత్సలు,మందులు, వారి పట్ల వైద్యాధికారి మరియు వైద్య ఆరోగ్యసిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు మరియు ఓ.పి. విభాగములోని రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐఇసి మెటీరియల్ ప్రదర్శన ను అవగాహన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబాటులో ఉండే విధముగా ప్రదర్శించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. కాన్పు వార్డును పరిశీలించి కాన్పు కొరకు వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ ని వీలైనంత వరకు నార్మల్ కాన్పు అయ్యే విధముగా జాగ్రత్త వహించవలేనని మరియు మాతాశిశు సంరక్షణ చర్యలు తీసుకోవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. బాలింత స్త్రీ కి మరియు పుట్టిన బిడ్డకు అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టవలేనని మరియు వారికి జె ఎస్ వై, జె ఎస్ ఎస్ కే కార్యక్రమాల క్రింద రావలసిన రాయితీలు సరైన సమయములో అందించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. మందుల గది ని తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించడం జరిగినది మరియు ల్యాబ్ ను, వ్యాధినిరోధక టీకాల గదిని తనిఖీ చేయడమైనది. డా. ఆర్. వెంకటరమణ

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి నంద్యాల.





## ఘనంగా 15 వ వార్డు టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ పుట్టినరోజు వేడుకలు

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 12 . పల్లె వెలుగు** :నంద్యాల తెలుగుదేశం పార్టీ 15 వ వార్డు ఇంచార్జ్ ఎబినేజర్ పుట్టినరోజు వేడుకలను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎబినేజర్ గారు గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ రాష్ట్ర , జిల్లా పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ . తెలుగుదేశం పార్టీ అభివ ృద్ధిలో తన వంతు ప్రాధాన్యత పోషిస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎబినేజర్ ని ఎల్లవేళలా గౌరవి స్తుం దన్నారు . అలాగే ఎబినేజర్ గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు .



ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డోన్ పట్టణంలో రిలయన్స్ స్మార్ట్ బజార్లో స్మార్ట్ దోపిడి.

**నంద్యాల జిల్లా బ్యూరో //డోన్ :-డిసెంబర్ 13 (నంది పత్రిక)**

డోన్ పట్టణంలో రిలయన్స్ స్మార్ట్ బజార్లో స్మార్ట్ దోపిడీ భారీగా జరుగుతుంది.. కాలం చెల్లిన శీతల పానీయలు విక్రయించడాన్ని వెలుగులోకి రావడంతో .. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫుడ్ ఇన్స్పెక్టర్ వెంకట రాముడు మరియు సిబ్బంది రిలయన్స్ స్మార్ట్ బజార్ లో విస్త ృత తనిఖీలు..
















## జనని నూతన ఆసుపత్రి

**ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ లావణ్య దేవి ఆధ్వర్యంలో వైద్య సేవలు**

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 12 పల్లె వెలుగు** ): నంద్యాల పద్మావతి నగర్ లో గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ లావణ్య దేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనని నూతన ఆసుపత్రిని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవిక ృష? ప్రారంభించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ పనీల్, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, మహిళా విభాగం నాయకులు డాక్టర్ వసుధ, డాక్టర్ నర్మద,డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ కార్తీకి ఆసుపత్రిలోని ఓపిడి, ఆపరేషన్ థియేటర్, వార్డు, ల్యాబ్, ఫార్మసీ, స్పెషల్ రూముల బ్లాక్ లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి క ృష?, డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ నంద్యాలలో అన్ని విభాగాల వైద్య నిపుణులు ఇప్పుడు అందుబాటులో ఉన్నారని, డాక్టర్ లావణ్య దేవి జనని ఆసుపత్రి ద్వారా ఆధునిక వసతులతో ప్రసూతి, గైనకాలజీ సేవలు ప్రజలకు అందించాలని కోరారు. పట్టణంలో చాలామంది గైనకాలజి నిపుణులు మంచి వైద్య సేవలు అందిస్తున్నారని, అన్ని ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరగడానికి ఇది దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య దేవి తల్లిదండ్రులు శ్రీనివాసులు, శివమ్మ,నంద్యాల పట్టణ వైద్యులు పాల్గొని డాక్టర్ లావణ్య దేవికి శుభాకాంక్షలు తెలిపారు.



## అటవీ జంతువుల గణన సేకరణ పై సదస్సు

**మహానంది, డిసెంబర్ 11, పల్లె వెలుగు** అటవీ జంతువుల గణన సేకరణ పై మహానందిలో పర్యావరణ కేంద్రం లో నీ అవగాహన సదస్సు నిర్వహించారు. అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మిశ్రా ఆధ్వర్యంలో నిర్వహించారు. అటవీ జంతువులకు సంబంధించి వివరాలు ఎలా సేకరించాలి మాంసాహార శాఖాహార జంతువుల కు సంబంధించి పాదముద్రలతో పాటు అవి విసర్జించే పెంటికలు వివరాలు సేకరించే విధానంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేంజర్లు రుద్రవరం శ్రీపతి నాయుడు నంద్యాల దినేష్ కుమార్ రెడ్డి, బండి ఆత్మకూరు జెడ్ ఎన్ నాజిర్ జ, చలమా ఉదయ్ దీప్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105,
Tekke,Nandyal- (Dist)APPin.code:518501 Cell No: 9849499960 9059696959